# శ్రీ రమణ జ్యోతి

మే 2022

ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi

May 2022

IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 94వ ప్రవచనం | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| 2. | గణపతి దర్శించిన తార | రేణుక అయ్యల సోమయాజుల | 8 |
| 3. | 'నేనెవడను' - సాధన: ఒక అవగాహన | దోనెపూడి వెంకయ్య | 13 |
| 4. | శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్) | జి. శ్రీహరిరావు | 18 |
| 6. | శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు | మల్లాది ఫణిమాల | 26 |
| 6. | Who is Getting Angry? | Dr K Subrahmanian | 30 |
| 7. | Self-Knowledge (Conclusion) | V Krithivasan | 35 |
| 8. | A Living Guru | V Ganesan | 39 |
| 9. | Dr K Subrahmanain - A Tribute | Nivedita Kuruvilla | 42 |
| 10. | The Unexpected Feast | TR Kanakammal | 46 |
| 11. | The White Peacock and the Veena | G V Subbaramayya | 50 |


## Events in Sri Ramana Kendram in May 2022

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 7th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
4. 24th - Maha Puja


© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.


**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**

**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# ఇవ్వడం అంటే హృదయపూర్వక సమర్పణ

డా॥ కే.యస్. గారి 94వ ప్రవచనం
అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

ఇటీవల గుజరాత్‌లో జరిగిన విపత్తు (భూకంపం) గురించి విన్నాం. అలాంటిది హైదరాబాదులో జరిగి వుండవచ్చు, మరెక్కడైనా కూడా కావచ్చు. అసలు అవి ఎందుకు జరుగుతాయని మనం చెప్పలేము. శాస్త్రజ్ఞులు తాము అనుకునే కారణాలను గురించి చెబుతారు, కాని వాళ్ళూ మానవమాత్రలే. అందరం తప్పులు చేస్తాం. ఎన్నో సంవత్సరాలుగా భారత పీఠభూమిలో భూకంపాలు రావన్నట్లు చెబుతూ వచ్చారు. అలాంటి విపత్తులు మనల్ని భయభ్రాంతున్ని చేస్తాయి. అంతటి భయంలోనూ మనం ఇంకా బ్రతికివున్నామన్నదే ఒక ఊరట. పెద్ద పెద్ద భవంతులలో నుండి బయటకు పరుగెత్తినవారు తాము మృత్యువుకు ఎంత దగ్గరలో వున్నామని అప్పుడు తెలుసుకుంటారు. అద్భుతాలను గురించి మాట్లాడుకునే మనం, ఎవరికో, చాలా మందికి అలా జరిగిందన్న దానికి వివరణ ఇవ్వలేము. ప్రత్యేకించి ఒక స్థలం అలాగ బలహీనపడడానికి కారణం, అది అప్పటిదాకా ఎందుకు తెలుసుకొన లేకపోయారన్నది వివరణకు అందనిది.

## జీవితం బుద్బుదం

వేలకొద్ది జనం పది, పదిహేను నిమిషాల వ్యవధిలో చనిపోయారన్నది జీవితం ఎంత బుద్బుదమో తెలియజెబుతుంది.

ఒకటి, రెండు రోజులు ఆ భయానక పరిస్థితిలో వుంటాం, మళ్ళీ యథాస్థితిని చేరుకుంటాం. మనం చేయవలసింది ఏమిటి? ప్రచారంతో సంబంధం లేకుండ, మనం ఎంత మాత్రం సహాయం చేయగలంలే అన్న భావన రాకుండ, అందరూ తోచినంతగా తోడ్పడాలి. ధనరూపంలో, లేదా పాత దుస్తుల రూపంలో ఎలాగో సహాయం అందివ్వాలి. మీ ప్రాంతంలో అలాంటి సహాయాన్ని సేకరించి బాధితులకు అందజేసే కేంద్రాలు వుంటాయి.

అప్పుడప్పుడు మనకొక సందేహం వస్తుంది. నేను ఇలా ఇస్తున్నాను కదా? అసలు అవసరమైన వాళ్ళకు అవి అందుతాయా? దానితో మనకు సంబంధం లేదు. సదుద్దేశం కలిగి ఇవ్వడం వరకే. సహాయపడతాయనే సంస్థలు ఆ పనిని సక్రమంగా చేస్తాయా? ఆ మాటకొస్తే ఏదీ చెప్పలేము. మనం ఎంత ఇస్తున్నామన్నది ముఖ్యం కాదు. మనం ఎంతగా హృదయపూర్వకంగా ఇస్తున్నామన్నదే ముఖ్యం. ఒకసారి ఇచ్చిన తరువాత, మనం ఇవ్వగలిగింది ఇచ్చాం, అంతే. అలాగ ఒకసారి ఇచ్చిన దాని గురించి ఆలోచించి, ఏమి జరుగుతోంది, వాళ్ళకు అందాయా, జరిగేది ఏమిటి? నేను కష్టాల్లో వున్న వాళ్ళకు ఏదో ఇచ్చాము. మిగతావి తెలుసుకొనకుండ, దైవకృపతో అలా వుండకపోతే, మనం తప్పు చేస్తున్నట్లే. మనం అనుకునే రీతిలో దాన్ని వాడుకోవాలనుకుంటే, నిజంగా మనం అతనికి ఇవ్వనట్లే. షరతులేవీ వుండకూడదు, అహం అందులో అడ్డురాకూడదు.

## అల్పబుద్ధి పనికిరాదు

అల్పబుద్ధితో ఆలోచిస్తే, మనం దేవుడిని కూడ అలాగే ఊహించినట్లే. విశ్వంలో కోట్లకొలది ప్రజలను సర్వదా రక్షిస్తున్న భగవంతుడు, మనల్ని మాత్రం మరచిపోతాడనుకోవడం అర్థం లేనిది.

దర్శకులు, భక్తులు, భగవాన్ కోసం పళ్ళు తెచ్చినప్పుడు, అవి ఎలా వాడబడుతున్నాయని గమనించేవారు. భగవాన్‌తోనే, "మీ కోసం పళ్ళు తెచ్చాను, అవి మీ దాకా రానే లేదు" అనేవారు. ఎందరో సమర్పించినప్పుడు భగవాన్‌కు ఆ ఒక్క రకం పండు అంది వుండక పోవచ్చు. "మీరు ఏదో తెచ్చి, నా ఎదుటపెట్టారు. ఎందుకు తెచ్చారు? వంటగదిలో పని చేసేవారు ఎవరో దాన్ని తీసుకెళ్ళి, తోచినట్లు అందరికీ ఇచ్చారు". ఇచ్చిన దానిని గురించి ఆలోచించడం, నిజంగా ఇచ్చినట్లు కాదు. ఇచ్చేదేదో సంపూర్ణంగా ఇవ్వాలి. ఇవి చిన్న విషయాలు కావు. భౌతికంగా ఏదైనా ఇవ్వడం చాలా సులభం. మానసికంగా సమర్పించినట్లు భావించడం చాలా కష్టం. భగవంతుడు మనకు ఎన్నో ప్రసాదిస్తుంటాడు. ఆయన మన దగ్గరకు వచ్చి, అన్ని ఇచ్చానే, సరిగా వాడుతున్నావా అని అడుగుతాడా? ప్రభుత్వం మనకు కరువు బత్తెం అంటూ ఎంతో ఇస్తుంది. కాని మనం పేదవానికి ఒక ఐదు రూపాయలు ఇవ్వాలంటే దానికి అర్హుడా అని ఆలోచిస్తాం.

అందుకే మనం ఇవ్వదలచుకున్నది ఏర్పరచుకున్న హుండీలో వేసినప్పుడు, కేంద్రం కార్యనిర్వాహకులు, వాటిని సంబంధిత

వ్యక్తులు/వ్యవస్థలకు అందజేస్తారు. సత్సంగాల తరువాత కేంద్ర నిర్వహణలో బాధ్యత వహించేవారు. అన్నిటినీ అసలైన చోటికి చేరుస్తారు. ఇది సవ్యంగా నిర్వహించబడడం మీరు గమనించే వుంటారు.

**అందరమూ యాచకులమే**

మొత్తం మీద మనం అందరమూ, అది, ఇది అంటూ ఏదో ఒకటి కావాలని అంటూనే వుంటాం. గొప్ప జ్ఞానులు తప్ప మనమందరమూ యాచకులమే; కొందరు గొప్ప వాటి కోసం, కొందరు తక్కువ వాటినీ కోరుతుంటాం. ఏదో ఒక దానిని అడగని వారు ఎవరైనా ఉన్నామా? మానవజీవితమే అంత. జ్ఞానులు ఏమీ అడగపోవచ్చు, వాళ్ళకు ఏ అవసరాలూ లేవు. కాని మనం వాళ్ళకు ఇస్తాం. తమకు అవసరం లేదు కనుక వాటిని ఇతరులకు ఇస్తారు, నలుగురికీ పంచమంటారు. అలాంటి సందర్భాలలో మన హృదయాలు కరుగుతాయి. మనకు చేతనైనంత ఇవ్వాలి. రెండవది, మనం ఇంతే ఇచ్చాము, ఇవ్వగలిగాము అన్న దాని గురించి చింతించాల్సిన పనిలేదు. హృదయంలో ఔదార్యం వుండాలి, ఆ తరువాత ఇచ్చామన్న దాని గురించి మరచిపోవాలి.

మన పిల్లల కోసం ఎంతో చేస్తాం. వాళ్ళు తిరిగి ఏమైనా చేయాలని కాంక్షిస్తామా? అప్పుడప్పుడు బిడ్డలకు మంచిది కాదన్నది కూడ ఇస్తాం. ఉబికి వచ్చే ప్రేమతో ఏమీ ఫరవాలేదులే అనుకుని ఇస్తాం. మనం ప్రేమించే పిల్లల పట్ల ఇలాగ ప్రవర్తిసాతం. మనలోని భావనలను బయటికి చెప్పలేము. ఈ మధ్య విపత్తు వల్ల

బాధపడుతున్న వారి కోసం పాత దుస్తులు ఇవ్వమని కోరినప్పుడు, కేంద్రంలో బోలెడన్ని బట్టలు చేరాయి. వెంటనే రైల్వేలో పనిచేస్తున్న పరిచయస్తులు వచ్చి వాటిని సేకరించి పంపకం చేసే వ్యవస్థకు అందజేయడం జరిగింది. అలాంటిదే నిజంగా ఇవ్వడం అన్నది. ఇవ్వదలచుకొన్నది ఎంతో శ్రద్ధతో ఇవ్వాలి.

## నమ్రత, శ్రద్ధ

అవసరం వల్ల గ్రహించే వారి పట్ల అగౌరవ భావం కలిగి వుండరాదు. అందుకే ఏ భావనతో ఇస్తున్నామన్నది అతి ముఖ్యం. అంటే ఎంతో నమ్రతతో ఇవ్వాం. నిజానికి ఇస్తున్నప్పుడు, మనమే ఆ సహాయాన్ని అందుకుంటున్న వారిగా భావించాలి. ఇస్తున్నది, ఎంతో సిగ్గుతో, అంతకంటే ఎక్కువ ఇవ్వలేకపోతున్నామే అన్న భావనతో ఇవ్వాలని ఉపనిషత్తులు చెబుతున్నాయి. అలాంటి దృక్పథం భగవంతుని కృపతో మాత్రం కలుగుతుంది. నిజానికి ధ్యానం, జపం, పూజ ఇవన్నీ అలాంటి దృక్పథం ఏర్పడడానికే, ఇతరుల పట్ల మంచి సంబంధాలు కలిగివుండడానికే.

**ధర్మమే దండమై నీదు దరికిజేర**
**దాల్చి చేయూతగా దాని ధరకువచ్చు**
**చున్న నీయలౌకిక మూర్తి కన్నులార**
**కన్నవారికి, జన్మంబు లున్నెరమణ**

-- శ్రీమతి సూరి నాగమ్మ గారు రచించిన
శ్రీ రమణ అష్టోత్తరశత పద్యకుసుమావళి

# గణపతి దర్శించిన తార

రేణుక అయ్యల సోమయాజుల

మాతర్నీల సరస్వతి ప్రణమతాం సౌభాగ్య సంపత్ప్రదే
ప్రత్యాలీడ పదస్థితే శివహృది స్మేరాన నాంభోరుహే
ఫుల్లేన్దీవర లోచన త్రయయుతే కర్త్రీం కపాలోత్పలే
ఖడ్గం చాదధతీ త్వమేవ సారాను త్వామీశ్వరీ మాశ్రయే
(శ్రీ తారాష్టకం)

ఈ విశాల సృష్టికి వరప్రసాదం లాంటిది శబ్ద శక్తి. శబ్దం నాలుగు వర్గాలుగా విభజింపబడినది. పర, పశ్యంతి, మధ్యమ, వైఖరి. ఆత్మ లేక ఈశునకు చెందినటువంటిదీ ''పర''. బహుశా పరాశక్తి అన్న పేరు ఈశ్వరీకి అందుచేతనే వచ్చిందేమో! రెండవది ''పశ్యంతి'' అనగా చూచునది (శక్తి) సకల విషయాలను ఎరుగునది. సమస్తాన్ని చూచే శక్తిగా పరాదేవత ''తార'' అయ్యింది.

మూర్తి ఆరాధనలో ఆమె స్వరూపాన్ని ఇంచుమించు కాళికతో సరిపోలుస్తారు. ఆమె తలపై నాలుగు జడలు నాలుగు దిశలకూ వ్యాపించి వున్నట్లు చూపబడింది. ఇవి పర, పశ్యంతి, మధ్యమ, వైఖరి అనే వాక్కు యొక్క నాలుగు రశ్మికళలై వుంటాయి. మూడు నేత్రాలు కలిగి, మెడలో కపాలమాలను ధరించి వుంటుందీమే. ఇవి జడ, జీవ పదార్థాలకు జ్ఞానాన్ని కల్గిస్తాయి. ఒకచేతిలో పదునైన ఆయుధం జ్ఞానం యొక్క చురుకుతనం తెలుపుతుంది. మరో

చేతిలో కమలం ఆమె హృదయ నివాసి అని సూచిస్తుంది. ఆమె రంగు ముదురు నీలం కాబట్టి ‘‘తార’’ అన్న నామంతో స్తుతించబడు తున్నది. పాముల వంటి ఆమె జడల నుండి విష వాయువులు విరజిమ్మినట్లు చూపుట శబ్దం అనేది ఎంత సామాన్యమైనదో అంత తీవ్రత గూడా కలది అని తెలియచేస్తుంది.

తార - ఉగ్రతార అని రెండు విధాలుగా పూజిస్తూ వుంటారు భక్తులు. ఉగ్రతారగా ఆమె హిరణ్యగర్భుని (సూర్యుని) శక్తి. అతనికి నీలగ్రీవుడు అన్న పేరు వున్నది. అందుచేత ఈమెకు ‘‘నీల’’ అన్న పేరు వచ్చింది. దశమహా విద్యలలో తారా విద్య రెండవది. శబ్దానికి మూలమైన దృష్టి యీమె కాబట్టి శబ్ద తరంగాలు ‘‘ఓం’’ అనే అక్షరం ఆమె నుండే పుట్టింది. అందుకే ఈ అక్షరాన్ని ‘‘అక్షర బ్రహ్మ’’ అని అంటారు.

స్త్రీ మూర్తిగా చెప్పబడిన తారను పురుష రూపంలో ‘‘రుద్రుడు’’ అంటారు. అనగా నాదం కలవాడు అని అర్థం. కేవలం చూపులతోనే మాట్లాడే భాష మౌన భాష. కావునే గురువులు శిష్యులకు మౌన బోధ చేసేవారు. "The Real Heart to Heart to talk is silence" అన్నారు భగవాన్ శ్రీరమణ మహర్షి. మౌన భాషలో భావము, రూపము, దృష్టి అదే ‘‘పశ్యంతి’’. దీన్నే ప్రణవమన్నారు ఋషులు.

‘‘శుక్ల’’ తార యొక్క అధిభూతి స్వరూపము. తెలుపునకు, నిర్మలత్వానికి, సత్యానికి, సత్య గుణానికి ‘‘శుక్ల’’ అన్న నామధేయం వర్తిస్తుంది. వేదములు అలనాటి ఋషుల నుండి వెలువడిన సత్య

దర్శకుల ప్రమాణ గ్రంథములు. శక్తీశ్వరుల తత్వాన్ని తెలిపేవి. కావునా శుక్లాదేవి అందు ప్రకాశిస్తుంది.

స్వాధినే హృదయే వాణీ సర్వమర్థంచ పశ్యతి

మనసా రంజితా వాణీ వ్యష్టేరనుభవం మితం

(హృదయ స్వాధీనం గల వాక్కు సర్వమునూ గ్రహించగలదు లేక చూడగలదు. మనసు ద్వారా వ్యక్తమైన వాక్కు వ్యష్టి అనుభవమునకే పరిమితమౌతుంది).

అధిదైవం "తార", అదిభూత రూపం "శుక్ల". మరి ఆధ్యాత్మ స్వరూపం ఏమిటీ అంటే, అది "చిత్ర". వాక్కు చిత్ర విచిత్ర ధోరణిలో వుంటుంది కావున, ఇటువంటి వాక్కును "చిత్ర"' అంటారు. జిహ్వ యందలి రసముల కలయికచే ఏర్పడే సరస్సును ఉపకల్పన చేయు శక్తిగా తారాదేవినే "సరస్వతి" అని అంటారు.

మంత్రాన్ని నేర్చుకోవాలంటే వాక్కుపై అధికారం సాధించటం యెంతో ముఖ్యం. నాయనగారు దశమహావిద్యలలో "ఓంకారమును ప్రణవమంటారు కదా! అవి శబ్ద శక్తిగా హృదయము నుండి వెలువడినప్పుడు "త్రిపుర భైరవీ" స్వరూపమవుతుంది. ఆ నాదము రూపము దాల్చి నాలిక మీదకు వచ్చేసరికి తార అవుతుంది. ఆ "తార"రూపము మన నాలుక మీద నుండే రసముతో కలిసి వాక్కు రూపములో బయటకు వచ్చినప్పుడు "మాతంగి" అవుతుంది. అదే ఉమా సహస్రంలో

''భవతి పరావాక్ భైరవ్యాఖ్యా పశ్యన్తీ సా కథితా తారా
రసనిధి మాప్తా జిహ్వారంగం మాతంగీతి ప్రథితా సేయమ్''

అని నాయనగారు వివరిస్తారు. ఆ వాక్కుపై మానవుడు ఎంత అధికారమును పొందితే అంత జ్ఞానవంతుడు అవుతాడు. దానికి సాధన అవసరము. గణతి మునికి నవద్వీప సభలో నాలుక తొట్రుపడినప్పుడు అంబికాదత్తుడు హేళనగా ''నువ్వు తారను ఉపాసించలేదా?'' వాక్కు స్ఖలించినదే అని అనటంతో గణపతి మునికి ఈ పరిహాసము బాగా బాధ కలిగిస్తుంది. బహుశా దక్షిణ దేశవాసులకు ఈ తారా మంత్రోపాసన తెలియదు. అందుకే తన తండ్రి తనకు ఉపాసించలేదు అని అనుకొని విచారించగా, ఈ తార బెంగాల్ నందు ఎక్కువగా ఉపాసిస్తారని తెలిసి, ఈ మంత్ర సిద్ధిని కూడా పొందాలను తలుస్తారు. నవద్వీప పరిషత్ సభలు ముగియగానే గణపతి ముని తన అనుచరులను వెనక్కు పంపి తను మాత్రం వైద్యనాధ్‌కు వెళ్ళారు. వైద్యనాథ్ సుప్రసిద్ధ ఈశ్వర క్షేత్రం కదా! గణపతి ముని ఈశ్వర దర్శనం చేసుకొని, ఆలయము లోనే ఒక అనువైన స్థలం చూసుకొని తన మూటను ప్రక్కనపెట్టి కొంతసేపు ధ్యానము చేసారు. తెలివి వచ్చేసరికి చీకటి పడింది. ఎదురుగా ఒక వ్యక్తి తనకోసమే ఎదురు చూస్తున్నట్లుగా ''స్వామీ మీరు యోగి వలే వున్నారు. ఇక్కడ మీకు క్షేమము కాదు. మా ఇంటికి రండి, మీకు వసతి, భోజనము కూడా దొరుకుతుంది. ఆ పైన మీరు శాంతముగా తపస్సు చేసుకోవచ్చు'' అని చెప్పారు.

అపరిచితుడైన ఆ వ్యక్తి ఆదరణ గణపతి మునికి ఆశ్చర్యము వేసింది. మాటల ద్వారా ఆ వ్యక్తి సురేశుడని తెలిసింది. ఇది కూడా ఈశ్వరుని కృపగా భావించి తన మూటను తీసుకొని లేవటానికి చూడగా, ఆ మూట అంతా విప్పి వేయబడి చిందరవందరగా ఉన్నది. అప్పుడు సురేశుడు చెప్పినట్లే జరిగిందని గణపతి ఎంచి ఆయన ఇంటికి వెళ్ళారు. సురేశుడు కవి, పండితుడు, దేవీభక్తుడు, తారా మంత్ర సిద్ధిని పొందినవాడు. మనం ఒకటి సంకల్పిస్తే భగవంతుడు యెలా కూరుస్తాడో చూడండి. గణపతికి తన కోరిక తీరటం కోసం ఈశ్వరుడు పంపాడా అన్నట్లు సురేశ పండితుడికి తన కోరిక చెప్పారు గణపతి. అతను అందుకు అంగీకరిస్తాడు. కానీ తారా మంత్రము స్త్రీ ద్వారానే ఉపాసన పొందాలని నియమం. అందుకని ఒక మంచి ముహూర్తమున తటాకము నందు స్త్రీని నిలబెట్టి సురేశ పండితుడు గణపతికి తారా మంత్రోపదేశము చేస్తారు. తారా, నీల రెండూ కూడా సరస్వతీ దేవి పేర్లు కనుక తారను ఉపాసిస్తే వాక్కు స్పష్టంగా వుంటుంది అని చెప్పారు. గణపతి ముని ఈ తారా మంత్ర దీక్షను తన భార్య విశాలాక్షమ్మకి ఇచ్చి, ఆమె ద్వారా చాలా మందికి ఇప్పించారు. ఈ విధంగా దక్షిణ దేశమున ఈ మంత్ర ప్రచారమును చేసిన తొలి వ్యక్తి శ్రీ కావ్య కంఠ వాసిష్ట గణపతి ముని.

ఓం నమో భగవతే శ్రీ రమణాయ.

# “నేనెవడను” సాధన - ఒక అవగాహన

- దోనెపూడి వెంకయ్య

భగవాన్ శ్రీరమణ మహర్షి, “నేనెవడను” అనే ప్రశ్నతో చేసే ఆత్మ విచార ప్రక్రియను గురించి చేసిన బోధ ఇలా ఉన్నది: ‘ఉపదేశ సారం’ లోని 16వ పద్యంలో

“చిత్తము దృశ్యముల్ చేరక తనది,

చిత్వమెఱుగుటయే తత్వమెఱుగుట”

అని చెప్పారు. “నేనెవడను” అనే గ్రంథంలో 19వ ప్రశ్నకు జవాబుగా, ఒక్కొక్కడును వైరాగ్యమును బూని, తనలో లోతుగా మునిగి ఆత్మ ముత్యమును పొందవలయును” అని చెప్పారు. “హృదయ కుహర మధ్యే అన్న శ్లోకానికి వ్రాసిన తెలుగు గద్యంలో” తన్ను తాను వెదకి మునుగు మనస్సు చేతనో ప్రాణరోధము వలన మునుగు మనస్సు చేతనో, హృదయమునంది, ఆత్మ నిష్ఠుడవు కమ్ము” అని చెప్పారు. “ఉన్నది నలుబది”లోని 28వ గద్యములో “నేను పుట్టు చోటును తీక్ష్ణమైన బుద్ధి చేత వాక్ప్రాణ బంధనముతో లోన మునిగి యెఱుగవలయును” అని చెప్పారు.

మనస్సు లోన మునుగుటకు చిత్తము దృశ్యముల నుండి వైదొలగాలని చెప్పారు భగవాన్. దృశ్యముల నుండి అంటే, దృశ్యములుగా ఉన్న శరీరము నుండి, ప్రాణము నుండి, మనస్సు నుండి, బుద్ధి నుండి, ఇంద్రియముల నుండి, ఇంద్రియ

విషయముల నుండి అనగా భార్య, పిల్లలు, ఇల్లు, ధన కనక వస్తు వాహనములు, ఊరు పేరు, వృత్తి వ్యాపారములు, కీర్తి ప్రతిష్ఠలు, చదివిన చదువులు, వీని అన్నింటినుండి, సమస్త జగద్విషయముల నుండి మనస్సు వైదొలగాలి. ఉపదేశసారంలోని 16వ పద్యంలో "దృశ్యంలో చేరక" అనే మాటలో ఉన్న భావం ఇదే. ఇది సర్వ విస్మరణము. దీనిలో గత స్మృతులు, భవిష్యదాకాంక్షలు కూడా కలిసి ఉంటాయి. దీనినే అనుభూత విషయ ప్రతీతి విస్మరణము, అని భూత విషయ ప్రతీతి విస్మరణము అని అద్వైత బోధ దీపిక అనే గ్రంథంలో పేర్కొనబడింది.

దృశ్యముల నుండి మనస్సు వైదొలగేందుకు "నేనెవడను" అనే గ్రంథములో చెప్పినట్లు వైరాగ్యమును అవలంబించాలి. "హృదయ కుహర మధ్యే" శ్లోకం లోను, 'ఉన్నది-నలుబది' లోని 28వ గద్యములో చెప్పినట్లు ప్రాణమును నిరోధించాలి, అనగా (శ్వాస పై ధ్యాస అనే ప్రక్రియ ద్వారా) వాక్ప్రాణ బంధనము చేయాలి. వైరాగ్యమును బూని, ప్రాణ నిరోధము చేసి, తన్ను తాను వెదకిన మనస్సు లోన మునుగుతుంది.

మనస్సులోన మునగడం అంటే సముద్రములోనో, బావిలోనో శరీరము మునిగినట్లు అని కాదు. అవి దృష్టాంతములు. రమణ యోగ సూత్రములలో కృష్ణ భిక్షు చెప్పినట్లు నేను తలపును, నేనెవడను అనే ప్రశ్నను, నేనును, ఆత్మను వదలక అంటిపెట్టుకొని

ఉండటం, అలా ఉంటే, మనస్సు కదలక నిలిచి, కుశాగ్రము వలె ఏకాగ్రమవుతుంది. "శ్రీరమణ రెమినిసెన్సెస్"లో (పేజీ 64) శ్రీ జి.వి. సుబ్బరామయ్య భగవాన్‌ను ఉదహరించి చెప్పినట్లు, సూది మొన వలె అవుతుంది. అదే మనోమూలము. ఆత్మమూలము అన్నా అదే. నేను పుట్టు చోటు అదే. అసత్యాంశములయిన దేహము మొదలగు వానిని వదలిపెట్టిన మనస్సు శ్రీరమణ ఏదోపలిద్యోప నిషత్తులో భగవాన్ చెప్పినట్లు ఆత్మయొక్క కిరణము వలె అవుతుంది. అత్యంతమయి, అమనస్స అయి దాదాపు మృతమనస్సు అవుతుంది. సముద్రపు లోతును వెదకబోయిన చక్కెర బొమ్మ (స్తుతి పంచకములో) సూక్ష్మమయిన చక్కెర కణము వలె అయినట్లు అవుతుంది. తన ద్రష్టృత్వమును దాదాపుగా కోల్పోతుంది. అత్యంత సూక్ష్మమయిన ద్రష్టృత్వము మిగిలి ఉన్న స్థితి అది. There is a subtle subjective element. అది ఆత్మ యొక్క, అహంత యొక్క కలయిక. (A combination of the Self and the Ego) శరీరము, ఆత్మ - వీని యొక్క ముడి చిజ్జడ గంధి లేక అహంవృత్తి అయితే, ఇది అహంత, ఆత్మ - వీని యొక్క కలయిక అయిన అహం స్ఫురణము. అణోరణీయ మయిన దీనిని కేవలాహం వృత్తి అని గానీ, ఆత్మాకార వృత్తి అని గానీ సంపూర్ణ సూర్యగ్రహణ సమయంలో తోచే 'ring' వంటిది అని గానీ అనవచ్చునేమో. సాధకుడు నిర్వికల్ప సమాధ్యను భవమును పొంది, తరువాత సహజ సమాధి స్థితిని పొందవలసి

వుంటుందని నాలుగు భాషల లోని ఉపదేశసార వ్యాఖ్యానములో (రమణాశ్రమ ప్రచురణ) 20వ పద్యము క్రింద చెప్పబడిన మాట ఇదే కావచ్చు.

ఈ స్థితిలో వెదకుట అనే ప్రశ్న యేముంటుంది? లోతుగా మునిగి ఆత్మ ముత్యమును పొందాలి అనీ, మునుగు మనస్సు చేత హృదయమును (ఆత్మను) అలా చేరాలి అనీ, లోన మునిగి నేను పుట్టు చోటును ఎఱుగాలి అనీ చెప్పారు భగవాన్. వెదకుట అంటే ఇక ఆత్మను పొందటమే, హృదయమును చేరటమే, నేను పుట్టు చోటును ఎఱుగుటయే. ఎఱుగుట అంటే ఆదిగా అగుట, అదిగా అగుట అంటే అదిగా ఉండటం. "To know is to become, to become is to be" అని ఆంగ్లంలో భగవాన్ చెప్పిన దానిని మురుగనార్ తమ అక్షరమణమాలా వ్యాఖ్యానంలో చెప్పారు కదా! ఉపదేశసారంలోనూ భగవాన్ ఏమి చెప్పారు? చిత్త్వము నెఱుగుట అన్నా, తానుగా తోచుట అన్నా, తానుగా వెలుగుట అన్నా, 28వ పద్యంలో ''తానుగా మనికియే'' అన్నారు. ఇది ప్రయత్న సిద్ధ నిర్వికల్ప సమాధి వంటిది, జాగ్రత్ సుషుప్తి వంటిది. ఎందుకంటే, నేను దేని కోసమైతే చూస్తున్నానో అదే నేను. దేని ద్వారా చూస్తున్నానో అదే నేను. ఇది సూర్యుడిని దీపంతో వెదకినట్లు ఉంటుంది. సముద్రంలో నీటికోసం ఒక అల మీది నుండి ఇంకో అల మీదికి దూకటం ఎందుకు? తాను ఏ అలలో ఉన్నాడో ఆ అలలో ఉన్నది నీరే కదా అని అనిపిస్తుంది ఇప్పుడు. సముద్రంలో ఈదుకుంటూ పోయే చేప సముద్రాన్ని వెదకినట్లుంటుంది. ఇంకా

చెప్పాలంటే సముద్రమే సముద్రాన్ని వెదకినట్లు ఉంటుంది. మెడలో ఉన్న హారాన్ని పోయిందనుకొని తిరిగి పొందినట్లుంటుంది. పులిపిల్ల తాను మేకపిల్లను అని భ్రమించి, తిరిగి పులిపిల్ల అని గర్జించి నట్లుంటుంది. ఇది అణోరణీయముమయి ఉన్న మనస్సు మహతోమహీయమయి, ఆత్మ ఉన్నట్లు, ఆత్మాకార వృత్తి అఖండా కారమును పొందినట్లుంటుంది, నది సాగరములో కలిసినట్లుంది. ఉపదేశసారంలో "చిత్వము నెఱుగుటయే తత్వము నెఱుగుట" అంటే ఇదే.

**జ్ఞానామృత కలశంబును**
**బూనికరంబందుదాని పుడమిజనులకు**
**నేనే పంచెద నిట ను**
**న్నానరుణాద్రినని నిలిచి తన్నారమణా**

**అరుణగిరి సింహపీఠాన నవతరిల్లి**
**పరమ నిర్వాణ సామ్రాజ్య ప్రభుడవౌచు**
**ప్రకృతికాంత నివాళులంబట్ట నెమళు**
**లాడ నొయ్యారమున వత్తువయ్య రమణా**

-- శ్రీమతి సూరి నాగమ్మ గారు రచించిన
శ్రీ రమణ అష్టోత్తరశత పద్యకుసుమావళి

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు
## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి)　　　　　　　　అనువాదం: జి. శ్రీహరిరావు

1945వ సంవత్సరము జూన్ 24వ తారీఖున ఉదయము పది గంటల ప్రాంతములో అలవాటు ప్రకారము శ్రీ భగవాన్ హాలులోనికి వెళ్ళాను. నేను ఇంకా పాడటం మొదలు పెట్టలేదు. శ్రీమతి తాల్యార్‌ఖాన్, తన స్నేహితురాలు బరోడా మహారాణితో కూర్చొని వున్నారు. ఆమె నాతో, “నిన్న సాయంత్రం, శ్రీ భగవాన్, మురునార్‌గారి పాటలలో అన్నిటికంటే గొప్పవైనవి నా స్నేహితురాలి కోసం చదివింప చేశారు. మీరు వాటిని మా కోసం అనువాదించి పెట్టాలి”, అన్నారు. ఆ క్రితం రోజు సాయంత్రం నేను లేను. వెల్లూరు వెళ్ళాను. పాటల అర్థం శ్రీ టి.పి. రామచంద్రయ్యర్‌గారు, నోటితో తెలియపరిచారట. కానీ వారికి అనువాదం రాతలో కావాలన్నారు.

శ్రీ భగవాన్, రామచంద్రయ్యర్‌గారితో, “అవి మురగనార్‌గారి ఉత్కృష్టమయిన పాటలు కావని చెప్పండి. కాని ఆమె ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో వారికి ఊరట కలిగిస్తాయని ఆ పాటలను సూచించాను” అన్నారు.

మొదటి పాటలో, భక్తురాలు చెంతేలేని తన ప్రియుడు (భగవంతుడు) కోసం పరితపిస్తూ, ఒక తుమ్మెద ద్వారా రాయబారం పంపిస్తుంది. రెండవ పాటలో, తుమ్మెద యీ విధంగా ఓదార్పు మాటలు చెబుతుంది. “ఎందుకు తొందర పడతావు? ఆయన నీ

హృదయం లోనే వున్నాడని చెప్పేదానివి కదా! ఆయనను అక్కడనే వుంచుకుని రోదించడమెందుకు?''

అనువాదం సమకూరుస్తానని మాట ఇచ్చి, నేను మురుగనార్ గారి పాట పాడసాగాను. పాట ముగించగానే శ్రీ భగవాన్, ఆఖరి చరణం వారి కోసం అనువదించమన్నారు. అనువాదం ఇలా వుంటుంది.

''అసంఖ్యాకమయిన తన భక్తుల కోర్కెలన్నీ తీర్చు శ్రీరమణులను తమ హృదయంలో భద్రపరుచుకున్న భక్తులందరూ దీర్ఘాయుష్మంతులు అవుదురు గాక!''

తరువాత 'సన్నిధిమురై' లోని ఒక చరణం పాడాను. శ్రీ భగవాన్ దానిని కూడా అనువదించమన్నారు. ఆ పాట అర్థం ఇలా వుంటుంది:

'తన పాదాల వద్ద శరణు పొందిన భక్తులందరి భారాన్నీ శ్రీరమణులు మోస్తారు. అది ఆయన బాధ్యత!' కాబట్టి వారెట్టి భయమూ పెట్టుకోనవసరమూ లేదు. వారి చుట్టూ ఎలాంటి ఆపదలున్నా, ఎలాంటి పరిస్థితులు నెలకొన్నా ఆదుర్దా పడనవసరము లేదు.'

అంతకు ముందు రోజు పాడబడిన పాటలు సామాన్యులకు అర్థమవడం కష్టం. బహుశా అందువలనే, శ్రీ భగవాన్ ఈ చరణాలను అనువదింప చేశారు. శ్రీ మహారాణిగారికి ఈ పాటల వల్ల తప్పక స్వాంతన కలిగి వుంటుందని నేను భావిస్తాను.

శ్రీ మురుగనార్ రచన శరణు పల్లాండును అందరూ చదవాలని నా అభిలాష. ఇది వారి పూర్వపు రచన 'సన్నిధిమురై' అంత ప్రాచుర్యము పొందలేదు. కానీ, ఒకసారి చదివితే వారి ఇతర రచనలంత గొప్పగానూ వుంటుంది; ఒక విధంగా శ్రీ భగవాన్ నిత్యపూజకు వాటికంటే గొప్పగా కూడా వుంటుందని నా అభిప్రాయం. అప్పుడప్పుడు శ్రీ భగవాన్ సన్నిధిలో తిరువాచకం నుండీ పఠించేవాడిని. ఒకసారి నేను పాడుతున్నప్పుడు శ్రీ మురగనార్ కూడా అక్కడే వున్నారు. "మీరు కూడా శరణంతో ముగియునట్లు ఒక అహవల్‌ను రాయకూడదా? అలా రాస్తే చాలా బాగుంటుంది" అని సూచించాను. కొన్ని నెలల తరువాత శ్రీ మరుగనార్ ఈ పుస్తక రచన పూర్తి చేశారు. పుస్తకం శరణంతిరు అహవల్‌లో వారీ సంఘటనను కూడా ఇలా ఉదహరించారు:

దేవరాయలు పూజించే దేవుడినే
నేను శరణుకోరుతున్నాను
ఆ దేవరాయలే యీ పద్య రచనను
ప్రోత్సహించి ప్రచురింప చేశారు.

ఈ పుస్తకము ముద్రింపబడిన తరువాత, శ్రీ భగవాన్ యెందుకనో ఈ పంక్తులను గమనించలేదు. అవి నన్ను ఉద్దేశించి రాయబడినవి అని వారికి తెలియలేదు. తరువాత గ్రంథ పీఠికలో నన్ను ఉదహరించడం చూసిన తరువాత నా గురించే రాశారని గ్రహించాను అని శ్రీ భగవాన్ అన్నారు.

శ్రీ భగవాన్ ఆజ్ఞ మేరకు, వారి అజమాయిషిలో, శ్రీ మురుగ

నార్‌తో కలిసి శ్రీ భగవాన్ కృత 'ఆత్మ విద్య'ను అనువదించాను. ఈ అనువాద సహాయంతో, హైదరాబాదుకు చెందిన ప్రొ. శివమోహన్ లాల్ ఈ రచనను ఉర్దూలోనికి తర్జుమా చేశారు. శ్రీ భగవాన్ జీవిత కాలంలో, 'ఆత్మ విద్య'కు చేయబడిన తాజా తర్జుమా.

అనువాదాల గురించి ప్రస్తావిస్తున్నప్పుడు, శ్రీ భగవాన్ నాకు తర్జుమాదారుగా వ్యవహరించిన వృత్తాంత మొకటి తెలియపరచాలి. ఇది 1944 ప్రాంతంలో జరిగింది. శ్రీ శివప్రకాశం పిళ్ళై గారి శిష్యుడు శ్రీ భగవాన్‌కు చూపించే నిమిత్తము, పిళ్ళై గారు రచించిన 108 పద్యములు తీసుకు వచ్చారు. పద్యములు శీర్షికలుగా వర్ణించ బడినవి. 'వాటిని ఆయన శ్రీ భగవాన్ సన్నిధిలో గానం చేశారు. వాటిలో రమణ సద్గురు మాలై, రమణ దేవమాలై మరియు విన్నపం అన్న సంపుటం అప్పటికే చేతి వ్రాతలో రాయబడినది, ఆశ్రమంలో వున్నది. నా ఉపయోగం కోసం కొన్ని పాటలు నేను కాపీ చేసుకున్నాను. ఆ పాటలు చాలా మట్టుకు నాకు నచ్చాయి. వాటిని ప్రచురిస్తే చాలా బాగుంటుందని తోచింది. 1000 కాపీలు ముద్రించ డానికి కావలసిన పైకము నా దగ్గర లేకపోయింది. నా దగ్గర నలభై రూపాయలు మాత్రమే వున్నవి. వాటితో 400 కాపీలు మాత్రమే ముద్రించగలమని ఆఫీసులో చెప్పారు. 'ముందు ఆ 400 కాపీలు ముద్రించి, తరువాత కావాలంటే యింకొక ముద్రణ చేయవచ్చు కదా'' అన్నాను.

కానీ, ఆశ్రమం వారు, నేనిచ్చిన పైకానికి ఇంకొంత జతచేసి

1000 కాపీలు ముద్రించారు. ఆ పుస్తకం గురించి నేను చాలా శ్రద్ధ తీసుకున్నాను. కాబట్టి, పీఠిక నేను రాయాలని సూచించారు శ్రీ భగవాన్. ''ఇంగ్లీషులో అయితే వెంటనే రాసేవాడిని కానీ తమిళం అంటే సందేహిస్తున్నాను'' అన్నాను నేను.

''అయితే మీరు ఇంగ్లీషులో రాయండి, నేను అనువదిస్తాను'' అన్నారు శ్రీ భగవాన్. అప్పుడు నేను తొలిపలుకు రాయగా, శ్రీ భగవాన్ అనువదించారు. ఇప్పుడు పుస్తకంలో ఉన్నది వారి అనువాదమే!

శ్రీ శివప్రకాశం పిళ్ళైగారు శ్రీ భగవాన్‌కు చిరకాల భక్తులు. శ్రీవారి పట్ల పిళ్ళైగారికి వున్న పూజ్యభావము అద్వితీయము. వారి కవితలు హృదయాంతరాళముల నుండి పుట్టుకువచ్చినవి కాన భక్తులను అంతగా ఆకట్టుకొంటవి. తమిళము తెలిసిన భక్తులందరూ ఈ గ్రంథము పఠించవలెనని నా కోరిక. శ్రీ భగవాన్ అనుమతితో, ఈ పాటలు కూడా సాయంత్రము 7-7.30 గంటల మధ్య చేయబడు పారాయణలో చేర్చబడినవి. శ్రీ భగవాన్‌తో నా చనువు పెరిగిన తరువాత, శ్రీరామకృష్ణులు శ్రీ గిరీష్‌చంద్ర ఘోష్ పట్ల ఎంత కరుణ చూపించారో, శ్రీ భగవాన్ నా పట్ల కూడా అదే కరుణ చూపించాలని ప్రార్థించేవాడిని. ప్రతి ఋషికీ ఒక గిరీష్ వుంటారని, శ్రీ భగవాన్ గిరీష్‌గా నన్ను స్వీకరించాలనీ ప్రార్థించేవాడిని.

''కోర్కెలు వుండటం సహజం. కానీ ఆ కోర్కెలు దుష్ఫలితాలకు దారి తీసేటప్పుడు, వాటి బారి నుండి కాపాడి

మమ్ములను రక్షించే బాధ్యత శ్రీ భగవాన్‌దే,'' అని ప్రార్థించేవాడిని. ఈ సందర్భంలో, శ్రీ సుందరమూర్తి నాయనార్, వివాహాన్ని ఎలా పరమేశ్వరుడు కలగ చేసుకొని ఆకరి క్షణంలో ఆపివేసి, ఆయనను తన బంటుగా చేసుకొన్నాడో ఆ వృత్తాంతాన్ని ఉదహరించేవాడిని.

ఇలా నేను మొరపెట్టుకున్నప్పుడెల్లా శ్రీ భగవాన్ సానుభూతితో విని చిరునవ్వు నవ్వేవారు. నా కదే చాలనిపించేది. ఒకసారి గిరీష్ గారి విషయం నేను ప్రస్తావించినప్పుడు, శ్రీ భగవాన్, ''గిరీష్ శ్రీరామ కృష్ణులకు తన వకల్తానామా యిచ్చారు'' అన్నారు.

''నాకు సాధ్యమైనంతవరకూ, నేనూ మీకు ఆ వకాల్తా యిచ్చాను'' అన్నాను శ్రీ భగవాన్‌తో. పరమేశ్వరుడు కలగ చేసుకొని సుందరమూర్తి నాయనార్‌ను కాపాడినట్లు శ్రీ భగవాన్, నన్ను కాపాడాలని ఒకసారి వేడుకున్నాను. ''అలా ఎంత మంది విషయంలో జరిగింది?'' అన్నారు శ్రీ భఘవాన్. ''అంతే కాకుండా, ఆయనను పెళ్ళి నుండి కాపాడి తన స్నేహితుడిగా స్వీకరించిన పరమేశ్వరుడు, సుందరమూర్తి నాయనార్‌కు తరువాత రెండుసార్లు వివాహం చేయటమేకాక, రెండవ భార్యకిచ్చిన మాట తప్పి వూరు వదిలి వెళ్ళిపోయిన సందర్భంలో కళ్ళు పోయేలాగా చేసి శిక్షించారు,'' అని ముగించారు.

నేను మొదటిసారి శ్రీ సుందరమూర్తి నాయనార్ రచించిన యీ ప్రార్థన (నిందాస్తుతి) చదివినప్పుడు, దానిని శ్రీ భగవాన్ సన్నిధిలో పాడాను. ప్రార్థన సారాంశము ఇది:

“ఓ తిరువత్తియూరు స్వామీ! నాలాంటి భక్తులు ఇతరుల నెవ్వరినీ పట్టించుకోకుండా నీకు శాశ్వతంగా బానిసలమై వున్నామే! మా హృదయాలు దుఃఖముతో పరితపిస్తూండగా మా బాధలు వివరిస్తూ నిన్ను రక్షణ కోసము వేడుకుంటున్నామే! నీవు మమ్ములను పూర్తిగా నిర్లక్ష్యము చేస్తున్నావు. సరేలే! నీవు ఒక్కడివే సంతోషంగా ఉండు”.

శ్రీ భగవాన్‌తో ఈ పాట గురించి ముచ్చటించినప్పుడు, శ్రీ భగవాన్ వివరణ ఇచ్చారు:

తన దృష్టి పోయినప్పుడు ఎంత వేడుకున్నా పరమేశ్వరుడు కరుణించనప్పుడు శ్రీ సుందరమూర్తి అలా రోదించారని తెలిపారు. “సదాశివునితో ఆయనకున్న చనువువల్ల ఆయన అలా పాడ గలిగారు” అని మళ్ళీ అన్నారు శ్రీ భగవాన్.

భక్తుల నమ్మకాన్ని పరీక్షించుట కోసమా అన్నట్లు, శ్రీ భగవాన్ వారిని సందిగ్ధంలోనూ, ఆదుర్దాతోనూ వుంచేవారు. కానీ వారికి ఎటువంటి ఆపదా రాకుండా మట్టుకు కాపాడేవారు. నా విషయంలో అలాగే జరిగింది. నా విషయంలో శ్రీ భగవాన్ ప్రదర్శించిన రక్షణ ఈ సంఘటనను వివరిస్తుంది:

నేను ఆశ్రమవాసిగా జీవనం సాగించడం ప్రారంభమయి ఒక సంవత్సరం గడిచింది. అప్పుడు ఒక విషయం బయటపడింది. 1936 నుండి 1941 వరకూ నేను చిత్తూరులో కోర్టు అధికారిక రిసీవరుగా వున్నప్పుడు, నా దగ్గర పనిచేసిన ఒక గుమస్తా చాలా ధనం కాజేశారన్న నిజం బయటపడింది. మొదట్లో ఆ మొత్తం రెండువేల

రూపాయలనుకున్నారు. కానీ ఈ విషయాన్ని సమూలంగా పరిశోధించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమయిన బృందాన్ని నియమించింది. ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆడిట్ అధికారులు తమ పరిశీలనలో గుర్తించని విషయాలు నిశితంగా పరిశీలించడం ఈ బృంద బాధ్యత.

ఈ బృందాన్ని నియమించటంతో బాటు, ప్రభుత్వం ఇంకొక ఉత్తర్వు కూడా జారీ చేసింది. ప్రభుత్వానికి కలిగిన నష్టం మొత్తం, ఆ సమయంలో పనిచేసిన అధికారులు పూడ్చాలనేది ఆ ఉత్తరపు సారాంశము. ఈ బృందం ఒక సంవత్సరంపాటు పనిచేసి, ఆ గుమస్తా కాజేసిన మొత్తం రూ.16,000గా గుర్తించారు. ఈ విషయం నాకు తెలియగానే నాకు చాలా భయం వేసింది. శ్రీ భగవాన్‌కు సందర్భమంతా వివరించాను. ఆ విచారణకు సంబంధించిన లావాదేవీలు దాదాపు రెండు సంవత్సరాలు నడిచాయి. మొదట్లోనే నేను శ్రీ భగవాన్‌తో మొరపెట్టుకున్నాను. “కొంతమంది తప్పులు చేసి, పర్యవసానముల నుండి రక్షించమని శ్రీ భగవాన్ దగ్గరకు పరుగిడి వచ్చి శరణు వేడుకుంటారు. నేనెట్టి తప్పు చేయలేదు. ఈ విషయం శ్రీ భగవాన్‌కు తెలుసును. ఈ దేహం చాలించే ముందు, శ్రీ భగవాన్ పాదాల చెంత ప్రశాంతంగా, నిర్విచారంగా కాలం గడుపుదామని ఇక్కడకు వచ్చాను. ఈ ఆపద నన్ను వెంటాడి నా జీవితాన్ని దుఃఖభూయిష్టం చేయాల్సిందేనా?”

(ఈ రచన శ్రీ రమణాశ్రమము ద్వారా ప్రచురింపబడిన ‘మై రికలక్షన్స్ ఆఫ్ భగవాన్ శ్రీ రమణ మహర్షి’ అనబడే గ్రంథము నుండి అనువదింపబడినది.)

# శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# శ్రీ కె. అరుణాచలం

**మల్లాది ఫణిమాల**

మధురైకు చెందిన శ్రీ కె. అరుణాచలం అనే శ్రీరమణ భక్తులు గాంధీవాది మరియు సమాజ సేవకులు కూడా. వీరు మధురై బోర్డుకు అధ్యక్షులుగా కూడా వ్యవహరించారు. 1932వ సంవత్సరంలో ఒక స్నేహితుని సలహా మేరకి శ్రీ కె. అరుణాచలం, శ్రీ రమణ మహర్షుల వారి దర్శనానికి మొట్టమొదటిసారిగా అరుణాచలంలో అడుగుపెట్టారు. శ్రీరమణులను సందర్శించుకుని వారి పవిత్రమైన సన్నిధిని ఆస్వాదిస్తూ మూడు రోజులు గడిపారు. ప్రశాంతమైన, నిర్మలమైన ఆ వాతావరణంలో ఉన్నానని గ్రహించారు. పునీతులైన శ్రీరమణుల సన్నిధిలో మౌనంగా కూర్చోవటం కన్నా ఈ లోకంలో ఆనందాన్నిచ్చేది లేదని కె. అరుణాచలం తెలుసు కున్నారు.

1932 వేసవికాలంలో శ్రీ కె. అరుణాచలం కొంతమంది యువకులతో కలిసి బెంగుళూరులో పని చేస్తుండేవారు. ఒకసారి సెలవులలో వారు సమీపంలో ఉన్న తమ స్వగ్రామానికి వెళ్లారు. అలా మధురైకి వెళ్లి బెంగుళూరు తిరిగి వస్తుండగా, ఒక స్నేహితుడు అరుణాచలంలో శ్రీరమణ మహర్షిగా ఆరాధింపబడే ఒక జ్ఞాని ఉన్నారని, వారిని దర్శించుకోమని సలహా ఇచ్చారు. స్నేహితుని సలహానుసరించి కె. అరుణాచలంగారు శ్రీరమణుల దర్శనానికై తిరువణ్ణామలై చేరారు.

శ్రీ రమణాశ్రమంలోని హాలులో శ్రీ కె. అరుణాచలం ప్రవేశించారు. సోఫాపై ఆసీనులైన శ్రీ రమణులను చూసినంతనే సాక్షాత్ సదాశివుని దర్శించినట్టు వారికి అనిపించింది. శ్రీరమణుల మొదటి చూపే గొప్ప విశ్వాసాన్ని, చెదిరిపోని ఆనందాన్ని కె. అరుణాచలం హృదయంలో రేకెత్తించాయి. శ్రీరమణుల చుట్టూ ఎందరో భక్తులు ధ్యానమగ్నులై కూర్చుని ఉన్నారు. మరికొందరు ధార్మిక సాహిత్యాన్ని చదువుకుంటున్నారు. ఇంకొందరేమో మధురంగా స్తోత్రాలను, శ్లోకాలను రాగయుక్తంగా ఆలపిస్తున్నారు. శ్రీరమణులు ప్రత్యేకమైన తేజస్సుతో వెలిగిపోతున్నారు.

శ్రీ కె. అరుణాచలం కూడా శ్రీరమణుల సన్నిధిలో ధ్యానానికి కూర్చున్నారు. మౌనంగా ఎన్నో గంటలు గడిచిపోయాయి. ఆ ప్రశాంత వాతావరణం భక్తులను ఉద్ధరించేదిగా అనిపించింది. రాత్రి భోజనం సమయం కావచ్చింది. అక్కడ ఉన్న భక్తులందరూ భోజనశాల వైపు నడుస్తుండగా, శ్రీ అరుణాచలం కూడా భక్తులతో పాటు భోజనశాలలోకి ప్రవేశించి అందరితో కలిసి భోజనం చేశారు. భోజనానంతరం కొందరు మాత్రమే హాలులోకి తిరిగి వెళ్లారు. అక్కడే ఉందామని అనుకున్న శ్రీ అరుణాచలానికి బొత్తిగా నిద్రపట్టలేదు! శ్రీరమణులు ఏం చేస్తారో చూద్దాము అనేటటువంటి కుతూహలం ఉన్నందువల్ల రాత్రంతా వారికి బొత్తిగా నిద్రపట్టలేదు. తెల్లవారు జామయినది. సుమారు మూడు గంటలకు శ్రీరమణులు సోఫా మీద నుంచి లేచి పక్కనే ఉన్న కోనేరు వైపు అడుగులు వేశారు. కాలకృత్యాలు అయ్యాక వారు ఆ కోనేరులో స్నానం ఆచరించారు. కౌపీనం మార్చుకుని విడిచిన కౌపీనాన్ని ఉతికి ఆరడానికి పక్కనే

పెట్టారు. తిరిగి హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొంతసేపయ్యాక వంటింట్లోకి వెళ్లి అక్కడ మిగిలిన భక్తులతో కలిసి కూరలు తరగటం, వంటలో పాలుపంచుకోవడం మొదలుపెట్టారు. ఉదయం ఫలహారం తయారు చేయడాన్ని పర్యవేక్షించి భక్తు లందరితో కలిసి ఫలహారం చేశారు శ్రీరమణులు.

రోజంతా ప్రవాహం వలె భక్తులు శ్రీరమణుల సన్నిధికి వస్తూనే ఉన్నారు. సాష్టాంగ పడి నమస్కరించే వారు కొందరైతే, మౌనముద్ర దాల్చి కూర్చునే వారు మరికొందరు! కొందరు అవలీలగా అంతర్ముఖత్వాన్ని శ్రీరమణుల అనుగ్రహం వల్ల పొంది వారి సన్నిధిలో అవధులు లేని శాంతిని అనుభవించేవారు. వీరందరి మధ్య శ్రీరమణులు చిన్ముద్ర ధరించిన దక్షిణామూర్తి వలె, చెరగని చిరునవ్వుతో, ఒక్కోసారి కళ్ళు తెరిచి మరికొన్నిసార్లు అర్ధనిమీలిత నేత్రాలతో భక్తులను ఆశీర్వదించేవారు. అప్పుడప్పుడు కొద్దిగా మాట్లాడేవారు కూడా.... వార్తాపత్రిక వచ్చాక పత్రికలోని పేజీలను తిరగ వేసేవారు శ్రీరమణులు. మనకు అర్థంకాని ప్రశాంతత ఏదో ఆశ్రమ వాతావరణంలో ఉంది అని అరుణాచలం గ్రహించారు. పునీతమైన మహర్షి దివ్య సన్నిధిని తనివితీరా ఆస్వాదిస్తూ, కె. అరుణాచలం మూడు రోజులు ఆశ్రమంలో గడిపారు.

శ్రీ రమణాశ్రమం విడిచి వెళ్లే ముందు, కె. అరుణాచలం శ్రీ రమణులను సమీపించి, "నేను ఎవరిని అనుసరించాలి?" అని ప్రశ్నించారు. అది విన్న శ్రీరమణులు, "మీరు ఏం చేస్తూ ఉంటారు!?" అని కె. అరుణాచలం గారిని ప్రశ్నించారు. కె. అరుణాచలం వారి మిత్రులతో కలిసి చేసే పనులు అంటే

బెంగళూరులో మురికివాడలను శుభ్రపరచడం, మద్యపాన నిషేదం, హరిజనోద్ధరణ చేస్తూ ఉంటామని శ్రీరమణులకు విన్నవించుకున్నారు. శ్రీరమణులు కె. అరుణాచలం మరియు వారి మిత్రులు చేసే కార్యక్రమాలన్నింటిని ఆశీర్వదించి, ఈ చక్కటి పనులను కొనసాగించమన్నారు.

''రమణులు అందరినీ ఊరకే ఉండమంటారు. ఊరకే ఉండటాన్ని ఆచరించి కూడా చూపిస్తారు. కానీ మహాత్మాగాంధీ అందరినీ కార్యనిమగ్నులై ఉండమంటారు. గాంధీ గారు కూడా ఎప్పుడూ ఏదో ఒకటి చేస్తూనే ఉంటారు. ఈ రెండింటిలో ఏది సరైనది?'' అనే సందేహాన్ని కె. అరుణాచలం శ్రీ రమణులను తీర్చమని కోరారు. మహర్షి అనన్య సామాన్యమైనటువంటి మందహాసం చేస్తూ, ''నేను ఊరికే కూర్చున్నానని నీతో ఎవరు చెప్పారు?'' అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు సమాధానంగా కె. అరుణాచలం శ్రీరమణులతో వినమ్రంగా, ''నేనే స్వయంగా చూశాను, భగవాన్!'' అని అన్నారు.

''అరుణాచలం! మీ భౌతిక నేత్రాలతో చూసినదే నిజమని ఎందుకు అనుకుంటున్నారు మీరు?'' అని రమణులు అడిగారు. నిజానికి శ్రీరమణులు అడిగిన ప్రశ్నకు కె. అరుణాచలం వద్ద సమాధానం లేదు. గురు రమణుల వద్ద సవినయంగా సెలవు తీసుకుని తిరుగు ప్రయాణాన్ని సాగించారు కె. అరుణాచలం. ఇలా కె. అరుణాచలం శ్రీ రమణాశ్రమమునందు గడిపిన మూడు రోజులలో ఎన్నో మధురమైన అనుభవాలు మరియు శ్రీరమణుల ఉపదేశాలు, వారి స్మృతి పథంలో సుస్పష్టంగా నిలిచిపోయాయి.

# Who is Getting Angry?

Talk 91 A

Dr K Subrahmanian

In general, all of us are very interested in finding out a lot about other things and other people; we seldom attempt to find out more about ourselves - what kind of person we are, why we become angry, jealous, etc. Some of us spend our entire lives trying to find out what so and so did, why he did what he did, etc. When we acquire a lot of information about a person or thing, we are called a 'specialist'. We are happy when people call us an 'expert' on something. Our whole life is spent in knowing a great deal about other people and things. While we actively participate and find great joy in gathering information about people and things, we become frightened when we are asked to find out who we are. Some of us don't even consider doing it. Those that try, realise how extra-ordinarily difficult it is. It is easier for us to pick up a book and read, or to interview someone to find out what happened in Hyderabad or elsewhere yesterday or the day before. We would rather lose ourselves in spiritual books like the *Ramayana* and the *Mahabharata* or doing some meaningless work than look within ourselves. This is one of the extraordinary things about human life; we are constantly exploring the world outside us, but are frightened to explore the one within us.

We are all proud of our possessions. We talk about 'my car', 'my house', 'my wife', 'my children', etc. Do we truly

possess any of them? The use of the word ‘possess’ suggests that we have control over them. Do we really have control over of our wife and children? Do they do whatever we want them to, or tell them to? We know from everyday experience, they do not. There are times when they make us very angry by going against our wishes. We don’t really have control over them. The same is true of our body as well. We constantly talk about ‘my arms’, ‘my legs’, ‘my eyes’, etc. But do we really have control over any of these organs? Once again, the answer is no. There are many parts of the body that we have no control over. Take for example, the tongue. Do we have control over it? Of course not! Otherwise, we would not say some of the things that we do. After an angry outburst, we become disappointed, and tell ourselves, “From tomorrow, I will control my temper - I will not get angry.” When we become jealous of someone’s achievements, we tell ourselves it is not good to be jealous. We ask ourselves, “Why am I jealous?” Nobody asks the question, “Who is the person who is jealous?” or “Who is this person who can’t keep his tongue in check?” The answer to these two questions is, “I am that person.”

